# అతిపరిశుద్ధమైన విశ్వాసం

భాగం - 2

## పాఠము-7



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము – 7

# అతిపరిశుద్ధమైన విశ్వాసం

**ముఖ్య గమనిక:** ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన “కింగ్ జేమ్స్ వెర్షన్” (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

నేడు మనము **విశ్వాసము** అను పర్యాంశము యొక్క రెండవ భాగమును ధ్యానించుదాం.

గత తరగతిలో క్రైస్తవులు ఎట్టి విశ్వాసములో వృద్ధి పొందవలెనని చూశాము, అది బైబిలు గ్రంథములో ఇలా పిలువబడియున్నది–




**అతిపరిశుద్ధమైన విశ్వాసము (యూదా 1:20)**

మరియు, ఈ విశ్వాసము బైబిలు బోధ యందు ఆధారపడినది, **దీనిని మాత్రమే సత్యము అని నమ్మవలెను (యోహాను 17:17).**

నేడు సంఘములో ఎలా ఈ అతిపరిశుద్ధమైన విశ్వాసమును,

బైబిలు జ్ఞానమును "తొలగిపోవునని" మరియు ఇది ఎలా సంభవిస్తుందో కూడా ధ్యానించెదము.

మనము ఒక ప్రవచన వాక్యమును చదివి పాఠమును ఆరంభించెదము-



**2 కొరింథీ. 11:3**

**"సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను."**

ఇచ్చట అపో. పౌలు, సాతాను హవ్వను ఏదేను తోటలో మోసపరచినట్లే సంఘమును మోసపరచునని భయపడుచున్నాడు.

ఇక్కడ సంఘమును **ఎందుకు** హవ్వతో పోల్చవలెను?...అని మీరు ఆశ్చర్యపడొచ్చు.

ఆదాము, హవ్వ ద్వారా మానవాళి విస్తరించియున్నరని...కాని వారి ద్వారానే **మరణము** కూడా సంప్రాప్తమాయెనని మనకు తెలుసు, క్రింది వాక్యము నందు స్పష్టముగా చదివెదము-

**రోమా 5:12**

**"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను."**

కాని తగిన సమయమందు **రెండవ ఆదము** వచ్చుట గూర్చి చదువుచున్నాము.

**1 కొరింథీ. 15:45**

**"ఇందు విషయమై...ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపజేయు ఆత్మ ఆయెను."**

అలాగే...**రెండవ హవ్వ** కూడ ఉండవలెను. అది మరెవరో కాదు...**సంఘము.**

ఆ ఔను, యేసుకు ఒక **వధువు లేదా పెండ్లికుమార్తె** ఉన్నది.
అదియే..**సంఘము**...**రెండవ హవ్వ** !

అపొ. పౌలు దీనిని గూర్చే చెప్పియున్నాడు, ఆ సాతాను హవ్వను ఏదేను తోటలో మోసపరచినట్లే, నేడు సంఘమునకు

**తప్పుడు ఉపదేశములను పరిచయం చేస్తూ**


మోసపరచడనికి సాతాను ఎంతో కృషి చేస్తున్నాడు.

ఆరంభ కాల సంఘములోనే **మోసమును ఎలా ప్రారంభించాడో** చూద్దాం-

**గలతీ 3:1**

**"O foolish Galatians ! Who has bewitched you that ye should not obey the truth...".**

**"ఓ అవివేకులైన గలతీయులారా, (మీరు సత్యమునకు లోబడకుండునట్లు) మిమ్మును ఎవడు భ్రమపెట్టెను ?"**



ఔను, యుదుల(మోషే) ధర్మశాస్త్రమును పాటించుట యందు గలతీయుల సంఘమునకు **అస్పష్టత** ఉన్నందువలన అపొస్తలుడైన పౌలు ఖండించి వారికి బుద్ధిచెప్పుట చూస్తున్నాము.

ఇది ఆరంభ కాల సంఘములో **గందరగోళానికి** దారితీసింది.

ఆరంభ కాల సంఘములో **అందరు యుదులే**, వారు మోషే **ధర్మశాస్త్రమును** ఖచ్చితంగా పాటించే సంప్రదాయము నుండి వచ్చినవారు, ఈ విషయములో


**పాటించవలెనా...లేదా !**

అని రెండు మనస్సుగల వారిగా ఉండిరి.

ఈ విషయాన్ని గూర్చి మరలా క్రింది వాక్యములో చదువుదాం-

**అపో. కార్యములు 15:1**

**"కొందరు యూదయనుండి వచ్చి...మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి."**



ఇది ఆరంభ కాల సంఘములోని యూద క్రైస్తవుల నడుమ లోబడుట యందు, మోషే ధర్మశాస్త్రం పాటించు విషయములోని సమస్యలను తెలిపే మరో సంఘటన.

ఔను, ఆరంభ కాల సంఘములోని యూదలు క్రైస్తవులుగా మారిన తరువాత మోషే ధర్మశాస్త్రం ఆచరించవలెనా వద్దా అనే విషయములో కలవరము ఏర్పడినది.

మరియు సాతాను వారిలో **మరింతగా గందరగోళము సృష్టించుటకు** ప్రయత్నించాడు !

సాతాను **మోసపురితమైన** కార్యములను అపొస్తలుల కాలమందే ఆరంభించెను.

**ఇప్పుడున్న స్థితిలో తన మోసము ఎంతగా విస్తరించియుండునో కొద్దిగా ఆలోచించి చూడండి!**

అంతేకాక, ఆది కాల సంఘములో వాడు చేసిన మరొక వంచనను గూర్చి చూశామంటే –

## 1 కొరింథీ. 15:12

"క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడని ప్రకటింపబడుచుండగా మీలో కొందరు మృతుల పునరుత్థానము లేదని యెట్లు చెప్పుచున్నారు?"

ఔను, ఇక్కడ సాతాను **పునరుత్థానమును గూర్చిన సందేహమును** లేపుట చూస్తున్నాము. తద్వారా సంఘము యొక్క ఆరంభ కాలములలో **"యేసు మరణము నుండి తిరిగి లేచెను"** అనే సువార్తను నిర్వీర్యంచేయుటకు ప్రయత్నించెను.

తరువాత శతాబ్దాలలో, **నిజముగా క్రీస్తు సిలువపై మరణించ లేదనే** ఉపదేశము అభివృద్ధి చెందింది. దీని తర్వాత కాలమున ఇది **ఖురాన్**(ఇస్లామియా మతగ్రంథం) సిద్ధాంతంగా మారినది.

**ఆయనకు బదులుగా వేరొకరు మరణించెనని...ఖురాన్ గ్రంథములో వ్రాయబడియున్నది.**

(ఆధారము : సురాహ్ ఆన్-నిసా 4 : వచనము 157)

"మరియు వారు చెప్పిన మాటలను బట్టి: మేము మరియా కుమారుడైన, అల్లాహ్ దూతగా వచ్చిన మెస్సియ అగు యేసును చంపితిమి.

ఆయన సిలువలో వేయబడక సరకబడినట్లు చెప్పబడుచున్నది, దీనిని అంగీకరించనివారును, ఇందు గూర్చి సందేహపడువారును..." - ఖురాన్

ఇలాంటి మోసములను గూర్చియు, వంచకులను గూర్చియు మన ప్రభువైన యేసు, అపొ. పౌలు **మనలను హెచ్చరించియున్నారు.** చదువుదాం-

## అపొ. కార్యములు 20:29,30

"నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును, వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు."

ఇక్కడ అపో.పౌలు **"తోడేళ్లవలె"** స్వభావం గల అబద్ధ ప్రవక్తల నుండి మందకు వచ్చు భయంకరమైన ఆపదను గూర్చి చెప్పుచున్నాడు, అయితే వారిని గూర్చి ప్రభువైన యేసు కూడ **ఎంతో కాలమునకు ముందే హెచ్చరించియున్నాడు,** అది



**మత్తయి 7:15**

**"అబద్ధ ప్రవక్తలనుగూర్చి జాగ్రత్తపడుడి. వారు గొర్రెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు."**

ఔను, వారు **"గొర్రెల చర్మము లేదా వస్త్రములు"** వేసికొని వత్తురు, గాని వారి **అంతరంగ స్వభావము "ఆకలివలన క్రూరమైన తోడేళ్లవలె"** ఉండును.

## ఈ మాటకు అర్థమేమి?

ఇక్కడ "గొర్రెల చర్మము లేదా వస్త్రములు" అనగా దయ, సౌమ్యత మొదలైన వాటి యొక్క **బాహ్యానుసార వేషధారణను** సూచించుచున్నది. కానీ తోడేళ్లు ఎలాగున క్రూరముగా గొర్రెలను చంపి తిని తన ఆకలిని తీర్చుకొన కోరునో అలాగే వారి హృదయ **("లోలోపలి")** ఉద్దేశములు కూడా **స్వార్థపూరితమైన స్వలాభము** కోరునదిగా ఉన్నది.

ఔను ఈ ప్రవచన వాక్యము అబద్ధ ప్రవక్తల స్వభావమును చూపుతున్నది !

ఇప్పుడు మనకు మరొక ప్రశ్న రావచ్చును–

## వాస్తవానికి, ప్రవక్త అనగా ఎవరు?
## అంతేకాక ప్రవచనమంటే ఏమిటి?

నేడున్న సంఘములలో మనం చూస్తున్నటుగా, ప్రార్థన కూటముల యందు ..**ఇతరుల సమస్యలను** గూర్చియు మరియు వ్యక్తిగత విషయాలను గూర్చియు బహిరంగంగా మాట్లాడుటయే ప్రవచనం. **ఇలాగు మాట్లడుట** ప్రవచనమా?

**ఈ ప్రశ్నకు జవాబును బైబిల్ నందు చదువగలము.-**

క్రింది వాక్యములో చదువుదాం–

**ప్రకటన 19:10**

**"...యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను."**

ఔను, **"యేసును గూర్చిన సాక్ష్యమే" "ప్రవచన సారము"** అని వ్రాయబడియున్నది.


అదియుకాక ఇది బైబిలు అంతయు సూచనలుగాను, ఉపమానముగాను తాళము వేయబడియున్నది.

కాబటి, బైబిలు గ్రంథములో తాళము వేయబడ్డ ఈ వాక్యములను గూర్చి వివరించుటయే లేదా బోధించుటయే **నిజమైన** ప్రవచనం, మరియు అలాగు చేయువారే **నిజమైన ప్రవక్తలును మరియు బోధకులునై** యున్నారు.

కానీ ఇక్కడ యేసు ప్రభువు దయను, సౌమ్యతను బాహ్యేనుసార **"వేషధారణగా"** చేసుకొని హృదయములో స్వార్థపూరితమైన స్వలాభముతో చిన్న మంద యొక్క ఆత్మీయమైన జీవితాన్ని నాశనము అబద్ధ బోధకులు లేదా ప్రవక్తలను గూర్చి **హెచ్చరిక** ఇస్తున్నాడు.



ఇలాంటి అబద్ధ బోధకులను గూర్చి అపొస్తలుడైన యోహాను తన ప్రత్రికలో వ్రాసియున్నాడు-



**1 యోహాను 4:1,2**

**“ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని, యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది.”**

ఇక్కడ అపొ. యోహాను **“ప్రతి ఆత్మను నమ్మకు”** అని హెచ్చరిస్తున్నాడు.

**“...ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.”** ఈ వాక్య భావమేమి?

**నేడు ఆత్మలను గూర్చిన సామాన్య అభిప్రాయము ప్రకారము... యోహాను రాత్రివేళ యందు దయ్యములను...పరీక్షించుటకు ప్రయత్నించమని చెప్పుచున్నాడా? !!**

## నిశ్చయముగా లేదు !

ఇక్కడ బైబిలు గ్రంథములో “ఆత్మ” అనే పదము వేవేరు అర్థములతో ఉపయోగించబడియున్నది, అయితే ప్రధానముగా ఇది **“అదృశ్యమైనది కాని,..శక్తిగలదిగా”** ఉన్నట్లు చూస్తున్నాము.

“ఆత్మ” అను మాటకు **మూడు** అర్థములు కలవు.
ఇప్పుడు ఒకొక్క **దానిని గూర్చి తెలుసుకుందాం-**

**1.** ప్రసంగి **12:7**

**“...,ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును.”**

“ఆత్మ” అనే పదానికి ఇదియే మొదటి అర్థం.
ఇక్కడ “ఆత్మ” అనగా - శరీరంలోని జీవమును పోషించి, సక్రియం చేసే **జీవశ్వాస.**

అది చాలా **శక్తివంతమైనది** మరియు అదృశ్యమైనది.

"ఆత్మ" యొక్క మరొక అర్థమునిచ్చు వాక్యమును చదువుదాం-

## 2. దానియేలు 2:1

**"నెబుకద్నెజరు...కలలు కనెను. అందునుగురించి ఆయన మనస్సు(SPIRIT) కలతపడగా ఆయనకు నిద్రపట్టకుండెను."**

ఆంగ్ల బైబిలు గ్రంథములోని "ఆత్మ(SPIRIT)" అను మాటకు తెలుగులో **"మనస్సు"** అని తర్జుమా చేయబడియున్నది.

ఇక్కడ "ఆత్మ" అను పదానికి గల రెండవ అర్థం...**మనస్సు.**

ఔను, మన మనస్సు లేక తలంపు కూడ అదృశ్యమైనవియు, శక్తిగలదిగా వున్నది.

జీవము గల ఒక శరీరమునకు మనస్సు లేకుండిన యెడల ఎలాగుండునో కొద్దిగా ఊహించి చూడండి.

మీ దగ్గరున్న మానసిక వైద్యశాలను సందర్శించి **జవాబును** తెలుసుకోండి.

అయితే **1 యోహాను 4:1**వ వాక్యములో చెప్పబడిన ఆత్మ యొక్క అర్థమేమి ? ఆత్మ అనగా **"జీవ శ్వాస"** లేదా **"మనస్సా"**?

**"...ప్రతి శ్వాసను నమ్మవద్దు" లేదా "...ప్రతి మనస్సును నమ్మవద్దు"!**

రెండు కాదు, ఈ రెండు అర్థము ఈ వాక్యమునకు చెందడం **లేదని** చూస్తున్నాము.

అలాగైతే "ఆత్మ" అను పదానికి మూడవదిగా ఒక అర్థము ఉండవలెను. దానిని గూర్చి క్రింది వాక్యమును చదివి తెలుసుకుందాం-

## 3. యోహాను 6:63

**"...నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి."**


ఇక్కడ యేసుప్రభువు "ఆత్మ" అనే పదానికి గల **మూడవ** అర్థమును చెప్పుచున్నాడు.

ఔను ఇక్కడ "ఆత్మ" **ఉపదేశమును లేదా బోధనను** సూచించుచున్నది.

ఇలాగున మనము **అన్ని బోధనలు నమ్మక బెరయా పట్టణస్తులవలె** బైబిలు వాక్యము ద్వారా శోధించి చూడవలెనని అపో. యోహాను హెచ్చరిస్తున్నాడు. బెరయా పట్టణస్తులు ఎలా శోధించిరో క్రింది వాక్యములో వ్రాయబడియున్నది.

## అపొ. కార్యములు 17:11

**"వీరు థెస్సలొనీకలో ఉన్న వారికంటె ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి."**



ఔను, ఆరంభ కాల సంఘములో బెరయా పట్టణస్తులు సత్యము కొరకు చూపిన **జాగ్రత్త మరియు విశ్వాసనీయత** నేటికి ఒక చక్కటి ఉదాహరణగా వున్నది.

అయితే సంఘము మరియు దాని అభివృద్ధిని గూర్చి అపొ. పౌలు క్రింది వాక్యములో ప్రవచించియున్నాడు –

## 1 తిమోతి 4:1,2

**"అయితే కడవరి దినములలో..., విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు."**

ఔను, మొదటి శతాబ్దంలోనే–
– ఆరంభ కాల సంఘము నందు – "తర్వాత కాలమున" ఉండబోవు పరిస్థితులను గూర్చి పరిశుద్ధాత్మ ప్రేరణతో అపొ. పౌలు ఈ మాటలను ప్రవచనరీతిగా చెప్పెను

**అది ఇంచుమించు 200 - 300 సం//ల తర్వాత కాలము.**

ఈ కార్యములు **మూడవ** మరియు **నాలుగవ** శతబ్ధములో కొందరు క్రైస్తవులు "విశ్వాసము నుండి తొలగిపోయి", క్రింది విషయాలను నమ్మడం ఆరంభించినప్పుడు నెరవేరింది.

1 తిమోతి 4 : 1,2 - **"మోసపరచు ఆత్మలయందు"** (ఆకర్షణ చేయు మరియు మోసగించు ఉపదేశములు)

1 తిమోతి 4 : 1,2 - **"దయ్యముల బోధయందును లక్ష్యముంచి"** (మూఢ నమ్మకాలు)

1 తిమోతి 4 : 1,2 - మరియు...**"అబద్ధికుల వేషధారణవలన"**

1 తిమోతి 4 : 3 - **మరియు..."వివాహమును నిషేధించుచు... ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు."**

## దీనికి అర్థమేమి?

ఇక్కడ చెప్పబడినవన్నియు **రోమన్ క్యాథలిక్ సంఘము** యొక్క అభివృద్ధిలో నెరవేరినది.

ఇంకను **బైబిలులో లేని అనేక ఉపదేశములు** బోధించబడెను మరియు అంగీకరించబడెను.

వాటిని గూర్చి రాబోయే పాఠములను ధ్యానించినప్పుడు తెలుసుకుందాం, ఉదాహరణకు: **ఆత్మ, నరకము, రక్షణ, పాపక్షమాపణ..మొదలగు పాఠ్యాంశాములు.**

లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని **మతపరముగా ప్రమాణము** చేసుకొనుట ద్వారా ఆచార్యతత్వమును, సహోదరీత్వమును పరిచయం చేసియున్నారు, అయితే బైబిలు క్రైస్తవమత గురువులకు లేదా బిషప్‌లకు విరుద్ధముగా బోధించుచున్నది. క్రింది వాక్యములో చదివి తెలుసుకుందాం–

**1 తిమోతి 3:2**

**"A bishop then must be blameless, the husband of one wife, vigilant, sober, of good behaviour, given to hospitality, apt to teach;"**

"అధ్యక్షుడగువాడు(Bishop) నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థబుద్ధిగలవాడును, మర్యాదస్థుడును, అతిథిప్రియుడును, బోధింపతగినవాడునై యుండి."

తర్వాత యేసుప్రభువు మరణమును జ్ఞపకము చేసుకొనుటకు **"శుక్రవారం మాంసం తినకూడదు"** అనే ఆదేశం అచరణలోకి వచ్చింది. దీనిని **బైబిలు బోధించుట లేదు.**

**(ఆరంభ కాల సంఘము యొక్క చాలా సంవత్సరాల చరిత్రను తెలుసుకొనుటకు "అపొస్తలుల కార్యములు" అనే పుస్తకమును చదవండి)**

ఇలాగున సంఘమును యొక్క అభివృద్ధి మరియు దాని గూర్చి చెప్పబడిన ప్రవచనములన్నియు నెరవేరినది.

తర్వాత మరొక ప్రవచనమును చదువుదాం–

## 2 తిమోతి 4:2-4

**"వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనాకథలవైపునకు తిరుగుకాలము వచ్చును."**

పైన చెప్పబడినట్లుగా దాని వలె సత్యము నుండి **తొలగిపోవుటకు** ఇది మరొక ప్రవచనము మరియు **"కల్పనా కథలకు" (దుర్బోధ/అసత్యమునకు)** తిరిగే కాలము గూర్చి కూడా చెప్పబడియున్నది.


కాని **2వ వచనములో** అపో. పౌలు తన సహోదరులకు బుద్ధిచెప్పుచున్నాడు–

**"సమయమందును అసమయమందును"** – దేవుని సేవకులు **పరిస్థితులు అనుకూలముగా వున్నను, ప్రతికూలముగా వున్నను** వాక్యము బోధించుటకు జాగ్రత్తగలవాడై సిద్ధంగా యుండవలెనని చెప్పుచున్నాడు.

కానీ మన సౌలభ్యానికి కాకుండా **ఇతరుల** పరిస్థితులకు అనుకూలముగా నడుచుకొనవలెను.

**"సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు" –**

సత్యమును బహు వాంఛతో బద్రపరచవలెను మరియు దానిని **ప్రేమతో, శాంతముతో బోధించవలెను.** దీనిని గూర్చి క్రింది వాక్యములో చదువగలము–



**ఎఫెసీ 4:15**

"<u>ప్రేమ గలిగి సత్యము చెప్పుచు</u> క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము."

**ఇలాగున ఆరంభ కాల సంఘములో మోసమును, అతిపరిశుద్ధమైన విశ్వాసము(బైబిలు జ్ఞానము) నుండి ఎలా తొలగిపోవుటకు ఆరంభమైనదని మరియు దానిని గూర్చిన ప్రవచనమును మనము చూశాము.**

ఇప్పుడు మనము **ఆరంభ కాల సంఘము** ఐదు ముఖ్య పట్టణాలలో స్థాపించబడుట జ్ఞాపకము చేసుకొనవలెను. అది

1. ఇశ్రాయేలులో ఉన్న యెరూషలేము,

2. గ్రీసు నందున్న **అంతియొకయలో**, మొట్టమొదటిగా శిష్యులకు "క్రైస్తవులు" అనే పేరుపెట్టబడెను.

**అపొ. కార్యములు 11:26**

**"వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి."**

3. ఉత్తర ఐగుప్తులో ఉన్న **అలెక్సంద్రియ**

4. టర్కీలో ఉన్న **కాన్స్టాంటినోపుల్**

5. ఇటలీలో ఉన్న **రోమా పట్టణము**

సంఘము యొక్క అత్యున్నత కార్యాలయములోని అధ్యక్షుడు అనగా బిషప్పు ద్వారా నిర్వహించబడియుండెను. క్రింది వాక్యము ద్వారా ఈ విషయాన్ని చదివి తెలుసుకొనగలము-

**1 తిమోతి 3:1,2**

**"...అధ్యక్షుడగువాడు నిందారహితుడును, ఏకపత్నీపురుషుడును...యుండవలెను,"**

బైబిలు ప్రకారముగా సంఘములో "అధ్యక్షుడు లేదా బిషప్పు" కార్యాలయం అత్యున్నతమైనది.

అతనే **ప్రధాన సేవకుడు** మరియు పెద్ద పట్టణలకు, వివిధ ప్రాంతాలకు వేర్వేరు బిషప్పు లేదా అధ్యక్షులు ఉండిరి.

కాబట్టి క్రైస్తవ సంఘములో అనేక బిషప్పులు లేదా అధ్యక్షులు ఉన్నారు. వారు సంఘము యొక్క సంక్షేమం కొరకు కలిసి చర్చించుటకు ఒకటిగా సమావేశమవుతుంటారు.

**అపొ. పౌలు, అపొ. యోహాను** కూడా ఇలాగున అధ్యక్షులుగా ఉన్నవారే. అయినను వీరికి **ప్రత్యేకమైన బిరుదులేవి** ఇవ్వబడలేదు. **(ఆధారం ప్రకటన 1:9 ఫిలిప్పి. 1:1)**

**నేడున్న పాస్టర్లు(క్రైస్తవ గురువులు), బిషప్పులు(అధ్యక్షులు) చూశామంటే వారు తమను ప్రత్యేకించి రెవరెండుగా(REVEREND) పిలుచుకొనుచున్నారు.**

**రెవరెండు (REVEREND)**

**అయితే బైబిలు నందు ఈ బిరుదు ఎవరికి సరిపోతుందో తెలుసా?**

**కీర్తనలు 111:9**

**(కెజెవి ఆంగ్ల బైబిలు నందు మాత్రమే ఈ వాక్యము సరిగ్గా అనువదించబడింది)**

**"He sent redemption unto his people: he hath commanded his covenant for ever: holy and reverend is his name."**

**"ఆయన తన ప్రజలకు విమోచనము కలుగజేయువాడు, తన నిబంధన ఆయన నిత్యముగా ఉండ నిర్ణయించు వాడు ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది(reverend)."**


ఔను, ఈ **నామము సర్వశక్తిగల దేవునికి మాత్రమే** వర్తిస్తుంది. మరియు యన్ఐవి బైబిలు అనువాదములో "అద్భుతమైనది(**awesome**)" అని వ్రాయబడియున్నది (ఉదాహరణకు: తమిళంలో **"భీకరమైనది"** అని అనువదించబడినది), తెలుగు బైబిలు నందు **"పూజింపదగినది"** అని తర్జుమా చేయబడియున్నది.

మనము ఎన లేని ఆయన సృష్టి పనిని గమనించినప్పుడు – ఉదాహరణకు ఆయన సృష్టియైన విశ్వములోని నక్షత్రములను, అంతులేని అంతరిక్షమును గమనించినప్పుడు అది “అద్భుతమైనదిగాను(**AWESOME**)” లేదా “భీకరమైనదిగాను” ఉండుట కనుగొందుము.

**అలాగున్నప్పుడు సృష్టికర్తను గూర్చి ఉహించి చూడండి.**

**నేడున్న పాస్టర్లు(బోధకులు), బిషప్పులు ఎవరైనా దేవుని పోలికలో ఉన్నరా?**

**..లేదా...దేవునికియ్యబడిన బిరుదును లేదా**
**నామమును ధరించుకొనగల అర్హత ఉన్నదా?**




దీనిని గూర్చి క్రింది వాక్యములో చదువుదాం-

**మత్తయి 23:9**

**"భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరుపెట్టవద్దు, ఒక్కడే మీ తండ్రి ఆయన పరలోకమందున్నాడు."**

మత సంబధమైన విషయముల యందు క్రైస్తవ ఉపాద్యాయుల నడుమా **"మాస్టర్ లేదా బోధకుడు"** అనునది **"తండ్రిని"** సూచించుచున్నది. **(మత్తయి 23:8)**

**ఎందుకు క్యాథలిక్ ప్రజలు యేసుప్రభువు మాటలకు లోబడుట లేదు?**




మరల మనము మరొక విషయాన్ని చదువుదాం-

**ఎఫెసీయులకు 1:22,23**

**"మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది."**

పై వాక్య ప్రకారము యేసే **"సంఘమునకు శిరస్సుగా"** ఉన్నాడు.

ఈ వాక్యము యొక్క వెలుగులో, పోప్ తానే సంఘమునకు "శిరస్సు లేదా అధిపతి" అని **తప్పుడు వాదం** చేసుకొనుచున్నారు...**ఇది ఒక అబద్ధం !!**


"పోప్" అనే మట **"పోప"** అనే లాటిన్ పదములో నుండి వచ్చినది,
దానికి **"తండ్రి"** అని అర్థము. !!



పోప్ సంఘమునకు **శిరస్సు లేదా అధిపతి** అని **నమ్ముచున్నారు.** వారు క్రింది వాక్యమును ఆధారము చేసుకొని అలాగు నమ్ముచున్నారు-


**మత్తయి 16:18,19**

**"మరియు నీవు పేతురువు, ఈ బండ మీద నా సంఘమును కట్టుదును,..."**



రోమన్ క్యాథలిక్ సంఘస్తులు ఈ వాక్యమును...**మొదటి పోప్** అగు అపో. పేతురు సంఘమునకు **"శిరస్సుగా"** నియమించబడెననియు,

ఇతడే సంఘమునకు **పునాది రాయి** అనుటకు వాడుచున్నారు.

 **ఇది నిజమా?**

ఈ మాటలు నిజమైతే కొన్ని నిమిషాల వ్యవధిలో మన ప్రభువుకు పేతురుకు మధ్య జరిగిన విషయములను చదువుదాం-

క్రింది వాక్యమును చదువుదాం-

**మత్తయి 16:22,23**

**"అయితే ఆయన పేతురు వైపు తిరిగి...సాతానా, నా వెనుకకు పొమ్ము..."**

ముందు చెప్పబడినవి నిజమైతే, సంఘమునకు **"క్రొత్త శిరస్సు** లేదా అధిపతిగా" నియమించబడిన పేతురును...

**వెంటనే "సాతానా" అని ఎందుకు పిలువాలి? ఇది విచిత్రమైనదిగా ఉన్నదా?**

**ఈ వాక్యమునకు అసలు అర్థమేమి?**

దీనిని అర్థము చేసుకొనుటకు సంభవము యొక్క నేపథ్యమును చూద్దాం-

**మత్తయి 16:13-17**

**"యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి - మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా, వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను, అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువని చెప్పెను. అందుకు యేసు - సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలుపరచలేదు. "**

ఇక్కడ ఈ వాక్యము యొక్క **"నేపథ్యము"** వ్రాయబడియున్నది...

**ఒక ప్రశ్న !**

**"మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా..."**

దీనికి అనేక సమాధానాలు చెప్పబడినవి గాని అవి నానావిధములైనవి, గందరగోళంగా ఉన్నది.

తర్వాత **15వ వచనములో** యేసు తన శిష్యులను చూచి మరొక ప్రశ్నను అడిగెను-

## "అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారినడిగెను"



అపొ. పేతురు పరిశుద్ధత్మ శక్తితో **సత్యమును** పలికెను.

అటుతర్వాతనే యేసుప్రభువు **18వ వచనములో** ఈ మాటలను చెప్పెను –

**మత్తయి 16:18** – **"మరియు నీవు పేతురువు, ఈ బండ మీద నా సంఘమును కట్టుదును,..."**

ఇక్కడ "పేతురు" అనే పేరు **"పెట్రోస్(Petros)"** అనే గ్రీకు పదము నుండి తీయబడినది

"పెట్రోస్" అనగా చిన్న రాయి.

ఈ **"బండ మీదనే"** అను మాట "పెట్రా(**petra**)" అనే గ్రీకు పదము నుండి తీయబడినది. దానికి పెద్ద రాయి అను అర్థం.



ఈ మాటకున్న **స్పష్టమైన వ్యత్యాసము** గ్రీకు భాషలో మాత్రమే కలదు.

మరియు యేసు తన సంఘమును ఏటువంటి "బండ" మీద కట్ట కొరుచున్నాడో చెప్పుచున్నాడు-

**సత్యము అనే పునాది మీద** సంఘము కట్టుబడుటను సూచించుచున్నది. దీనిని గూర్చి చదివి తెలుసుకుందాం-

## 1 తిమోతి 3:15

"నేను ఆలస్యము చేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది."

అంతేకాక యేసు **తాను మత్రమే** సంఘమునకు పునాదిగా వున్నాడని క్రింది వాక్యములో చెప్పుచున్నాడు-

## 1 కొరింథీ 3:11

"వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ఈ పునాది యేసు క్రీస్తే"

యేసు తానే "సత్యముగా" ఉన్నాడని సూచించుచున్నాడు, చదువుదాం-

## యోహాను 14:6

"యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు. "

ఇలాగున యేసు **తానే** సంఘమునకు పునాదిగా ఉన్నాడను సంగతిని పేతురుతో చెప్పుచున్నాడు.

నూతన యెరూషలేము యొక్క 12 పునాదిరాళ్లలో **ఒకడు** పేతురు, దీనిని గూర్చి క్రింది వాక్యములో చదువుదాం-

## ప్రకటన 21:14

"ఆ పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులుగలది, ఆ పునాదుల పైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపొస్తలుల పండ్రెండు పేర్లు కనబడుచున్నవి. "

ఇప్పుడు మత్తయి సువార్తలో చెప్పబడిన **"రాజ్యము యొక్క తాళపుచెవి"** యొక్క అర్థమేమి?

## మత్తయి 16:19

**"పరలోకరాజ్యము యొక్క తాళపుచెవులు నీ కిచ్చెదనుబీ నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను."**

ఈ వాక్య ఆధరముగా రోమన్ క్యాథలిక్ సంఘస్తులు **పరలోకరాజ్యము** యొక్కయు, **పాతాళ లోకము** యొక్కయు తాళపుచెవులు పోప్ యొద్ద వున్నదని సాధరణముగా నమ్ముచున్నారు.

**కానీ దీనికి అర్థము ఇదేనా?**

**"తాళపుచెవి"** అనగా **ఒక వస్తువు లేదా...ఒక అవకాశం అనే "ద్వారమును" తెరవడానికి** ఉపయోగపడే ఒక సాధనాన్ని **సూచించుచున్నాది.**

మరలా ఇది **అధికారాన్ని స్వీకరించుటను సూచించుచున్నది.**

దీనిని క్రింది వాక్యములో కనుగొనగలము–


## ప్రకటన 1:18

**"...మరణము యొక్కయు, పాతాళలోకము యొక్కయు తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి. "**

కాబట్టి, ఇది **"అవకాశమనే ద్వారమును"** సూచించుచున్నది –

మరియు ఇది **"దేవుని రాజ్య తరగతిలో"** సభ్యుడిగా అగుటకు పిలుపు, ఇందులోని **రెండు తరగతులను మొదట** ఆరంభించినది పేతురు.

పేతురు ద్వారా తెరవబడిన ఆ రెండు "తాళపుచెవులు" –




**యూదుల** కొరకు **తాళపుచెవి** పెంతెకోస్తు దినమందు తెరవబడెను – **మే నెల క్రీ.శ. 33వ సంవత్సరం.**

**(అపో.కా 2:14,41)**

**2**

**అన్యజనుల** కొరకు
**తాళపుచెవి** కొర్నేలి
ఇంటిలో
తెరువబడెను –
**అక్టోబరు** నెల క్రీ.శ
**36వ సంవత్సరం.**

**(అపో.కా 10:23,48)**



మన యేసు ప్రభువు **"పరలోక రాజ్యము"** (క్రీస్తు మార్గమును సూచించుచున్నది) గూర్చిన చరిత్రను ప్రవచించెను, వారిలో కొందరు **"రాజులుగాను, యాజకులుగాను"** ఏర్పరచబడియున్నారు–

**ప్రకటన 1:6**


**"...ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను."**

సువార్త కాలములో <u>సంఘము యొక్క ఎదుగుదలని</u> రెండు **ఉపమానముల** ద్వారా మనము చూడగలము.

క్రింది వాక్యమును చదివి ఆరంభిద్దాం–

**మత్తయి 13:31,33**

**"ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను – పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది, అది విత్తనములన్నిటిలో చిన్నదే గాని పెరిగినప్పుడు కూరమొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును."**



## ఈ ఉపమానము యొక్క అర్థమేమి ? లేదా ఇది దేనికి సూచన ?

ఇది <u>**మొదటి శతాబ్దములో**</u> సంఘము స్థాపించేందుకు గల కార్యములు చిన్నదిగా ఆరంభించబడుటను మరియు తర్వాత వచ్చిన శతాబ్దములో సంఘము యొక్క ఎదుగుదలను కూడ సూచించుచున్నది.

మనమిప్పుడు ఉపమానము యొక్క వివరణను చూద్దాం-

**“ఆవగింజ”** → ఆవగింజ ఎంత చిన్నదో అలాగే సంఘము కూడ 12 మంది అపొస్తలులతోను, కొందరు శిష్యులతోను <u>చిన్నదిగా</u> ఆరంభిచబడుటను సూచించుచున్నది.

**“ఒక మనుష్యుడు తీసికొని”** → ఇది రాజ్య సువార్తను ప్రకటించే పనిని సూచించుచున్నది, ఈ కార్యములు మొదట యేసుప్రభువు ద్వారా **ఆరంభించబడి,** తర్వాత ప్రభువు యొక్క పర్యవేక్షణలో అపొస్తలుల ద్వారా, తన శిష్యుల ద్వారా కొనసాగించబడినది. దీనిని గూర్చి **అపొ.కా 1:8లో** చదువగలము.

**“తన పొలములో విత్తె’** → పొలము లేదా నేల...**లోకమును** సూచించుచున్నది (**ఆధారము మత్తయి 13:38**). కాబట్టి, యావత్తు లోకమునకు సువార్త ప్రకటించే పనిని సూచించుచున్నది.

**“అది పెరిగినపుడు”** → చరిత్రలో **కాలము గడిచేకొలదీ** సంఘము యొక్క అభివృద్ధిని సూచించుచున్నది - ఇది తరువాతి 300-1000 సంవత్సరాల కాల వ్యవధి.

సాధారణంగా ఆవగింజ చెట్టు 2-3 అడుగు ఎత్తే పెరుగుతుంది కాని ఈ ఉపమానము

**"ఒక పెద్ద చెట్టుగా"**

పెరిగెననుట, ప్రకృతిని మించిన **అసాధారణమైన** పెరుగుదలకు సూచన.

**ఇలాగున క్రైస్తవ్యం అసాధారణమైన రీతిలో వృద్ధిపొంది, అధిక సంఖ్యగల గొప్ప మతముగా మార్పు చెందింది.**

**"ఆకాశపక్షులు"** – ఇది **"వాయుమండల సంబంధమైన అధిపతి"** (ఎఫెసీ. **2:2**) యొక్క సేవకులకు సూచనగా ఉన్నది లేదా సంఘములోనే ఉంటూ లోక ఆదాయమును, లోక మర్యాదను కోరుకునే **లోక సంబంధమైన మనస్సు గల ప్రజలను** సూచించుచున్నది.

**"కొమ్మలయందు నివసించునంత చెట్టగును"** – ఈ లోక సంబంధమైన మనస్సు గల ప్రజలు క్రైస్తవ వ్యవస్థాపనలో ముఖ్యత్వమును మరియు **అధికారము గల ముఖ్యమైన స్థానాలను** తీసుకొన్న దానిని సూచించుచున్నది.

**ఔను, ఇది నేడున్న "క్రైస్తవ్యం" యొక్క వివిధ శాఖల(750 తెగలు) యందు గల స్థానలను ప్రవచనాల ద్వారా స్పష్టముగా కనుపరుచుట లేదా ?**

**(నామమాత్రపు క్రైస్తవ్యం)**

యేసు వేరొక ఉపమానమును చెప్పియున్నాడు, దానిని చదువుదాం–

**మత్తయి 13:33**

**"అంతట మరియొక ఉపమానము వారితో చెప్పెను – పరలోకరాజ్యము, ఒక స్త్రీ తీసికొని పిండి అంతయు పులిసి పొంగువరకు మూడు కుంచముల పిండిలో దాచి పెట్టిన పుల్లని పిండిని పోలియున్నది."**

ఈ ఉపమానమును పూర్తిగా అర్థముచేసుకోవాలంటే **మూడు** ముఖ్యమైన విషయాలు మనము తెలుసుకొనవలెను.

1. "పులిసిన పిండి" 2. "స్త్రీ" 3. "మూడు కుంచముల పిండి"



ఇవన్నియు **సూచనుగానే** చెప్పబడియున్నది.

వాటి యొక్క అర్థములను తెలుసుకుందాం, "పులిసిన పిండి"ని గూర్చి చదువుదాం-

## 1."పులిసిన పిండి"'

## మత్తయి 16:11

**"నేను రొట్టెలను గూర్చి మీతో చెప్పలేదని మీరెందుకు గ్రహింపరు ? పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చియే జాగ్రత్తపడుడని చెప్పెను."**

ఇక్కడ పరిసయ్యులు, సద్దూకయ్యులు అనువారి **"పులిసినపిండి"** దేనికి సూచన ? మనము దీనికి జవాబును **అపొ.కా 23:8వ** వాక్యములో చదువుదాం-

**అపొ.కా 23:8** ➡ **"సద్దూకయ్యులు పునరుత్థానము లేదనియు, దేవదూతయైనను ఆత్మయైనను లేదనియు చెప్పుదురు"**

కాబట్టి బైబిలు నందు **"పులిసిన పిండి" తప్పుడు ఉపదేశములను** సూచించుచున్నది.

## 2. "ఒక స్త్రీ పిండి తీసుకొని"

**ఈ స్త్రీ ఎవరు ?**

బైబిలు నందు స్త్రీ అనగా సంఘమునకు సూచనగా వున్నది. మరియు సంఘము యేసుకొరకు నియమింపబడిన పవిత్రురాలైన కన్యక లేదా వధువు, దానిని గూర్చి చదువుదాం-

## 2 కొరింథీ 11:2

**"దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగి యున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని".**

కానీ ఇక్కడ ఈ స్త్రీకి మంచి గుణము **లేదు** !!

**ఆ స్త్రీ ఎవరిని సూచిస్తుంది ?**

ఈ స్త్రీ **ప్రకటన 7:3లో** చెప్పబడిన **అబద్ధ సంఘమును** సూచించును. ఆమె "భూరాజులతో" లేదా పౌర రాజకీయ శక్తులతో **చట్టవిరుద్ధమైన అనుబంధమును ("వ్యభిచార సంబంధం")** కలిగి యున్నది

**"భూరాజులతో"**

## 3. "మూడు కుంచముల పిండి"

మూడు కుంచముల పిండి అంటే క్రైస్తవ జీవితమునకు ఆధారమైన మూడు **"స్తంభములను"** సూచించును. అవి **విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ.** వీటిని గూర్చి క్రింది వాక్యమున చదువుదాం

## 1 కొరింథీ 13:13

**"కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే."**

ఈ మూడు కుంచముల పిండి **"మెట్టుమెట్టుగా దిగజారుతూ"**



**తప్పుడు ఉపదేశముల** ద్వారా పులిసిన పిండిగా మారి నాశనమైనది. ఇది ఎలా జరిగినదో చూద్దాం-

**"విశ్వాసము"**

**"అతిపరిశుద్ధమైన విశ్వాసము" మత సంప్రదాయం** ద్వారా భర్తీ చేయబడినది.

(సమన్వయపరచబడిన విశ్వాసము - ఉదాహరణకు: అపొస్తలుల విశ్వాస ప్రమాణము)...మరియు బైబిలు పఠనము అశ్రద్ధతో విడువబడి, **లోకప్రకారమైన నమ్మకాలు, ఉపదేశములు** సంఘములోని నిజమైన విశ్వాసము, నిరీక్షణలోకి క్రమముగా ప్రవేశించనారంభించెను.

బైబిలు నందున్న **సత్యము** మెల్లగా మరుగైపోయినది. దీని ప్రభావం ఏ మేరకున్నదని రాబోయే తరగుతలలో బైబిలు ఉపదేశములను **లోతుగా** ధ్యానించునప్పుడు తెలుసుకుందాం-

**"నిరీక్షణ"**

మనకు ఇవ్వబడిన గొప్ప నిరీక్షణ

**2 తిమోతి 2:12 - "సహించినవారమైతే ఆయనతోకూడ ఏలుదము"**

**2 తిమోతి 2:12వ** వాక్యము ప్రకారముగా **క్రీస్తు యొక్క రెండవరాకడలో** సంభవించాల్సిన ఈ కార్యము మార్చబడి, **ప్రస్తుత జీవితములోనే** ఈ పాలన లోకరీతిగా దొరుకునని నమ్మబడెను.

ఈ కార్యము ఆదికాల సంఘము నుండే ఆరంభించబడెనని క్రింది వాక్యము ద్వారా తెలుసుకొనగలము.

**1 కొరింథీ 4:8,10**

**"ఇదివరకే మీరేమియు కొదువలేక తృప్తులైజితిరి, ఇదివరకే ఐశ్వర్యవంతులైతిరి, మమ్మును విడిచిపెట్టి మీరు రాజులైతిరి, అవును మేమును మీతోకూడ రాజులమగునట్లు మీరు రాజులగుట నాకు సంతోషమే గదా ?"**

**10వ వచనము - "మేము క్రీస్తు నిమిత్తము వెఱ్ఱివారము, మీరు క్రీస్తు నందు బుద్ధిమంతులు, మేము బలహీనులము, మీరు బలవంతులు, మీరు ఘనులు మేము ఘనహీనులము."**

ఔను, ఇలాగున ఇది ఆదికాల సంఘములోనే ఆరంభమైనది, అనగా **పరిపాలన** దాహంతో అధికారము చూపుటకును, **ఈ జీవితములోనే లోకరీతిగా ఘనతను** ఆశించిరి.

కాబట్టి పరిశుద్ధ రోమా రాజ్యమునకు...**క్రీస్తు కొరకు యుద్ధము** చేసిరి. ఈ సిలువ యుద్ధములో రక్తము చిందుటకును, శ్రమపెట్టబడుటకును తెగించిరి.

ఔను, ప్రస్తుతం శ్రమలను సహించినవారమైతే ఆయనతోకూడ ఏలుదము అను గొప్ప నిరీక్షణను...**తర్వాత** పూర్తిగా కోల్పోవుదము.



**"ప్రేమ"**

ఆఖరిగా **"ప్రేమ"**, సత్యము మరుగైపోయినందువలన తండ్రి ప్రేమయు, కుమారుని ప్రేమయు చల్లారి, **ఈ లోక స్వభావమగు స్వార్థము** సంఘమును పూర్తిగా ఆవరించుకొనినది.

**ఔను, సత్యమును, దేవుని మాటల యందు క్రైస్తవ్యం యొక్క నిజమైన సిద్ధాంతములు, సంఘములో నుండి ఎలా తొలగిపోయినదని ఈ ఉపమానము చెప్పుచున్నది.**

క్రింది ప్రవచన **వాక్య** ప్రకారము **నేటి పరిస్థితిలో** నెరవేరుచున్నది-

**యెషయా 29:13**

**"ప్రభువు ఈలాగు సెలవిచ్చియున్నాడు - ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చుచున్నారు, పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు గాని తమ హృదయమును నాకు దూరము చేసికొనియున్నారు. వారు నా యెడల చూపు భయభక్తులు మానవుల విధులను బట్టి వారు నేర్చుకొనినవి."**



ఔను, **మత సంప్రదాయం**, "మానవ విధులు" మరియు **దుర్బోధలు** ప్రేమా స్వరూపియగు దేవుని ఒక **ప్రేమ లేని, భయంకరమైన** దేవునిగానే చిత్రీకరిస్తున్నవి.

అంతేకాక , లోతైన అర్థముగల పాటలను **హృదయాంతరంగమునుండి పాడబడక, <u>పెదవులతో</u> పాడబడుచున్నవి.**

**ఉదాహరణకు, "యేసు ప్రభో నీకు నేను – నా సమస్తమిత్తును"** అను పాటలోని ప్రతి మాట యొక్క భావము గూర్చి **అనాలోచితముగా** పాడుచున్నారు. **నిజముగా యేసుకు సమస్తమివ్వాలి.**

**నేటి క్రైస్తవుల...స్థితిని** ఈ ప్రవచనము ఉదహరిస్తున్నది.

**ఈ ప్రవచనములో చెప్పబడినవన్నియు నేటి దినములో నెరవేరుచున్నవి గదా!**

అయితే **సత్యమును** గూర్చియు, ఆదికాల సంఘములో దాని **స్పందన** గూర్చియు క్రింది వాక్యములో చదివి చూచినప్పుడు–

**అపో.కా 28:22**

**"అయినను ఈ విషయమై నీ అభిప్రాయము నీవలన వినగోరుచున్నాము ఈ మతబేధమును గూర్చి అంతట <u>ఆక్షేపణ చేయుచున్నారు,</u> ఇంతమట్టుకు మాకు తెలియుననిరి."**

ఔను, ఈ సత్యము, దేవుని పిలుపు ఆదికాల సంఘములోనే కాక,...**నేడును చాలావరకు అంగీకరింపబడుటలేదు** !

**క్రీస్తును వెంబడించినవారు "క్రైస్తవులుగా" పిలువబడుటకు ముందు వేరేవిధముగా పిలువబడినది మీరెరుగుదురా ?**

ఔను, ఈ నామమును గూర్చి క్రింది వాక్యములో చదువుదాం–

**అపో.కా 24:5**

**“.., భూలోకమందున్న సకలమైన యూదులను కలహమునకు రేపువాడును, నజరేయుల మతభేదమునకు నాయకుడునైయున్నట్లు మేము కనుగొంటిమి.”**

ఔను, యేసును వెంబడించినవారిని–

## నజరేయులుగా పిలిచిరి.

అలాగే, నేడును **సత్యమును నిజమైన విశ్వాసముతో** వెంబడించు వారిని **“కలహమును రేపువారిగా”** పిలుస్తున్నారు.

అయితే వీటన్నిటిని మించిన దేవుని వాగ్దానము మనకున్నది

**సామెతలు 4:18**

**“పట్టపగలగువరకు వేకువ వెలుగు తేజరిల్లునట్లు నీతిమంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును.”**


**ఔను, నిశ్చయముగా “నీతిమంతులకు” (క్రీస్తును వెంబడించువారికి) దేవుడు “నిత్యము తేజరిల్లు వెలుగైన” సత్యమును వాగ్దానము చేసియున్నాడు.**

**సకలమైన కలతులు, తప్పిదముల మధ్యలో విశ్వాసముతో సత్యమార్గమున నడుచువారికి దేవుడు తన ప్రేమను, సత్య(“వెలుగు”) మార్గములో నడుపుదలను నిశ్చయముగా అనుగ్రహించునని హామీ ఇచ్చెను.**

**.......ఆమేన్.......**



For Private Circulation Only




NOT FOR SALE

For more Subjects contact: MESSENGERS OF CHRIST  E-mail: thekingdom1_6@yahoo.com